25న జప్తు వాహనాలకు వేలం

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

వివిధ కేసుల్లో జప్తు చేసిన వాహనాలకు ఈ నెల 25న ఉదయం 9 గంటలకు రాజమహేంద్రవరంలోని జిల్లా రవాణా అధికారి కార్యాలయంలో వేలం నిర్వహిస్తామని జిల్లా రవాణా అధికారి ఎస్.ఎం.కృష్ణారావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వాహనాలు ఎక్కడ ఉన్నవి అక్కడే, అదే కండిషన్‌లో వేలం వేస్తామన్నారు. వేలంలో పాల్గొనేవారు ముందుగా వాహనాలు తనిఖీ చేసుకోవాలని, రూ.2 వేలు డిపాజిట్ చేయాలని, వేలం అయిన తరువాత డిపాజిట్ తిరిగి చెల్లించేస్తారన్నారు. వేలంలో పాల్గొనే వ్యక్తి రూ.200 సర్వీస్ ఛార్జీ చెల్లించాలని, వాహనం పొందిన తరువాత జిఎస్‌టి చెల్లించాల్సి ఉంటుందన్నారు. వేలంలో పాల్గొనేవారు ఆధార్ జిరాక్స్‌ను తీసుకురావాలన్నారు. వేలం సొమ్ము 50 శాతం వెంటనే చెల్లించాలన్నారు. మిగిలిన 50 శాతం 48 గంటల వ్యవధిలో చెల్లించాలన్నారు. వేలం రద్దు, తేదీ మార్పు పూర్తి హక్కు జిల్లా రవాణా అధికారికి ఉంటుందన్నారు.

ఎన్‌ఎల్‌ఎస్ పొగాకుకు అంతర్జాతీయ గుర్తింపు

పొగాకు కొనుగోళ్ల ప్రారంభోత్సవంలో ఎంపీ భరత్

ప్రజాశక్తి - గోపాలపురం

అంతర్జాతీయ మార్కెట్లో ఎన్‌ఎల్‌ఎస్ పొగాకుకు మంచి గుర్తింపు ఉందని, దానికి అనుగుణంగా పండించిన నాణ్యత గల పొగాకు అధిక గిట్టుబాటు ధర లభిస్తుందని రాజమహేంద్రవరం ఎంపీ మార్గాని భరత్ రామ్ అన్నారు. గురువారం గోపాలపురం టొబాకో బోర్డులో పొగాకు కొనుగోలు ప్రక్రియను బోర్డు ఆక్షన్ సూపరింటెండెంట్ ఎం.ఆదిశేషయ్య ఆధ్వర్యంలో ఎంపీ మార్గాని భరత్ రామ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ మన దేశ పొగాకు నాణ్యతగా ఉండడంతో అంతర్జాతీయంగా మంచి గుర్తింపు ఉందన్నారు. నాణ్యత గల పొగాకు ఈ అప్ ల్యాండ్ ప్రాంతంలో ఉండడంతో అనేక దేశాల కంపెనీలు ముందుకు వచ్చి కొనుగోలు చేస్తున్నాయన్నారు. ప్రపంచ దేశాల్లో పొగాకుకు మంచి డిమాండ్ ఉందన్నారు. అయితే ప్రొడక్షన్ పెంచాలా లేదా అనేది కేంద్ర ప్రభుత్వం పరిధిలో ఉందన్నారు. ఎన్‌ఎల్‌ఎస్ పరిధిలో 50 మిలియన్ పొగాకు ఉత్పత్తి జరుగుతుందన్నారు. ప్రపంచ దేశంలో మన ప్రాంతపు పొగాకు మంచి గుర్తింపు నాణ్యత గల పొగాకు ఎగుమతులు అధికంగా ఉన్నాయి కాబట్టి భవిష్యత్తులో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాల బట్టి పొగాకు ఉత్పత్తి పెంచాలా, యథావిధిగా ఉంచాలా అనేదానిపై నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. అంతర్జాతీయ మార్కెట్‌కు అనుగుణంగా రైతులు పండించిన నాణ్యత పంటకు మంచి గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. దీనిపై బోర్డు అధికారులు మాట్లాడుతూ గోపాలపురం పొగాకు బోర్డు పరిధిలో 4,248 హెక్టార్లు పొగాకు పంట సాగు జరుగుతుందన్నారు. సుమారు 2,788 బేరన్ల రిజిస్ట్రేషన్ జరిపినట్లు తెలిపారు. విస్తీర్ణానికి సంబంధించి 9.2 మిలియన్ కేజీలు బోర్డు అనుమతి ఇచ్చినట్లు తెలిపారు. 150 కేజీల లోపు మాత్రమే బేళ్లను తీసుకురావాలని తెలిపారు. మొదటి రోజు వేలంకు 27 బేళ్లు తీసుకురాగా 8 కంపెనీలు పాల్గొని వచ్చిన బేళ్ళకు అత్యధిక ధర రూ.210 రూపాయలు పలికిందన్నారు. రైతులకు సబ్సిడీ కరెంటుపై, ఇటీవల కురిసిన వర్షాలకు నష్టపోయిన రైతుల సమస్యను సిఎం దృష్టికి తీసుకువెళతామని రైతులను అన్ని విధాలా ఆదుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రీజనల్ మేనేజర్ జిఎల్‌కె.ప్రసాద్, ఐటిసి కంపెనీ జిఎం కళ్యాణ్‌రామ్‌రెడ్డి, ఐటిసి మేనేజర్ యశ్వంత్‌కుమార్, పిఎస్‌ఎస్ కంపెనీ ప్రతినిధి రఘు, జిపిఐ ప్రతినిధి శ్రీనివాస్ రెడ్డి, అలియన్స్ కంపెనీ ఎం.శ్రీనివాసరావు, డెక్కన్, భాష, రైతు సంఘ అధ్యక్షులు పిన్నమనేని మధు, ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ, గోపాలపురం సొసైటీ అధ్యక్షులు కూసం రామ్మోహన్‌రెడ్డి, వెలగా శ్రీరామమూర్తి, ముల్లంగి శ్రీనివాసరెడ్డి, నందమూరి సత్యనారాయణ పాల్గొన్నారు.

పొగుకును పరిశీలిస్తున్న ఎంపి భరత్ రామ్

సమీక్షా సమావేశంలో వివిధ శాఖల అధికారులతో కలెక్టర్ మాధవీలత

గర్భిణుల్లో రక్త హీనత నివారణపై దృష్టి

- కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

గర్భిణుల్లో రక్తహీనత నివారణకు కృసి చేయాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అధికారులను ఆదేశించారు. గురువారం వెలపూడిలోని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్యాంపు కార్యాలయం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఎస్.జవహర్‌రెడ్డి పాఠశాల విద్య, సుస్థిర అభివద్ధి లక్ష్యాలు, స్పందన, గడపగడపకు మనప్రభుత్వం ద్వారా చేపట్టి అమలు చేస్తున్న లక్ష్యాల పురోగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్, ఇతర అధికారులు హాజరయ్యారు. సిఎస్ జవహర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకంగా అమలు చేస్తున్న విద్య, వైద్యం సుస్థిర అభివద్ధి లక్ష్యాలు, స్పందన, గడపగడపకు మనప్రభుత్వ వంటి పథకాలను ప్రజలకు సంతప్తి స్థాయిలో లక్ష్యసాధన అందేలా అధికారులు నిబద్ధతతో పనిచేయాలని ఆదేశించారు. కలెక్టర్ డా కె. మాధవీలత అధికారులతో మాట్లాడుతూ జిల్లాలో వై ఎస్ ఆర్ సంపూర్ణ పోషణయాప్ లో పిల్లలకు వైయస్‌ఆర్ సంపూర్ణ పోషణ కింద 7784 (98.4%) పిల్లలకి పోష్టి కాహారం అందచేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆరోగ్య పరిరక్షణ ఎస్ డి జీ లక్ష్యాల కోసం 14,768 మంది లక్ష్యంకాగా ఇప్పటి వరకు 11764 (79.66%) వివరాలు, 0-5 వయస్సు కి చెందిన 45036 (68%), 6-19 వయస్సు కి చెందిన 28,505 (90%) డేటా ఎంట్రీ పూర్తి చేసినట్లు మాధవీలత పేర్కొన్నారు. జిల్లాలో 15-19 వయస్సుల గర్భిణులు 7,789మందిని గుర్తించామన్నారు. వీరిలో రక్తహీనత గల 1820 మందికి పౌష్టికాహారాన్ని అందిస్తున్నామన్నారు. 6ఏళ్లలోపు బరువు తక్కువగా ఉన్న పిల్లలను 3,121 మందిని గుర్తించి వైఎస్‌ఆర్ సంపూర్ణ పోషకారాన్ని అందిస్తున్నామన్నారు. జిల్లాలో 6 ఏళ్ల వయస్సు గల 96,455 మంది పిల్లను గుర్తించి ఇప్పవరకు 55 శాతం ఆధార్ నవీకరణ చేశామన్నారు.

సుస్థిర అభివద్ధి లక్ష్యాలను సాధించడానికి 12 శాఖలకు చెందిన 58 అంశాల పట్ల క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బందికి అవగాహన కల్పించడం ద్వారా ఇప్పటి వరకూ 38 లక్ష్యాలను ఆధార్ అనుసంధానం ద్వారా పర్యవేక్షణ చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాగి జావను అందించడం కోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మధ్యాహ్న భోజన పథకం అమలులో 692 స్కూల్స్ లో 95 శాతం పైగా విద్యార్థులు, 217 స్కూల్స్ లో 80-95% మంది, 77 స్కూల్స్ లో 80 మంది కంటే తక్కువ మంది పిల్లలు ఆహారాన్ని తీసుకోవడం జరుగుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ స్కూల్స్ లో ఫేజ్ -1 నాడు నేడు కింద చేపట్టిన పనుల నిర్వహణ తీరును పరిశీలించడం జరుగుతున్నట్లు పేర్కొన్నారు. విద్యుత్, మరుగుదొడ్లు, త్రాగునీరు వంటి వాటి నిర్వహణ అంశాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడం పై ఉపాధ్యాయులకు, పేరెంట్ కమిటీ ల భాధ్యత పై సూచనలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం జరుగుతున్న ఇంటర్మీడియట్ పరీక్షలు, త్వరలో నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షల ఏర్పాట్ల పై సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్‌ఒ జి.నరసింహులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఇ డి.బాలశంకరరావు, పంచాయతీరాజ్ ఎస్‌ఇ ప్రసాద్, డిప్యూటీ డిఎంహెచ్‌ఒ ఎన్. వసుంధర డిఎల్‌డిఒ పి.వీణాదేవి పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి

- కలెక్టర్ మాధవీ లత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

గత వారం నిర్దేశించిన లక్ష్యాలలో 482 ఇళ్లకు 203 ఇంటి నిర్మాణాలు పూర్తి చేసినట్టు, పెండింగ్ ఇంటి నిర్మాణాలు ఈ వారం లక్ష్యాలతో పాటూ పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి డివిజన్, మండల అధికారులతో జిల్లా హౌసింగ్ అధికారి, జె.సి.పిదుకు రాంతో కలిసి ఆన్‌లైన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రానున్న మూడు వారాల్లో 2,519 ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాల్సి ఉన్నాయన్నారు. వాటిలో 1,796 రూఫ్ లెవెల్, 723 రూఫ్ పూర్తయినవి ఉన్నాయన్నారు. ఆయా ఇంటి నిర్మాణాలు ఏప్రిల్ 8 నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి వారం జిల్లాలో 482 ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేయాల్సి ఉంటుందన్నారు. గతవారం జిల్లా వ్యాప్తంగా 203 ఇళ్లను మాత్రమే పూర్తి చేశారని, రానున్న 15 రోజుల్లో 964 ఇళ్లతో పాటు, ఈ వారం మిగిలిన లక్ష్యాలను సాధించడానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. కోరుకొండ, కడియం, చాగల్లు, గోకవరం, రాజానగరం, కొవ్వూరు అర్బన్, రూరల్, పెరవలి మండలాలు 10 శాతం కంటే తక్కువ పురోగతి సాధించాయని తెలిపారు. జిల్లా సగటు పురోగతి 14 శాతం ఉందని, నూరుశాతం సాధించే దిశగా అడుగులు వేయాలన్నారు. ప్రస్తుతం ఇంటి నిర్మాణ పనులకు వాతావరణం అనుకూలంగా ఉన్న దష్ట్యా ఇంటి నిర్మాణాలు వేగవంతం చేయాలని కోరారు.

ధాన్యం కొనుగోళ్లపై శిక్షణ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ధాన్యం కొనుగోళ్లపై సిబ్బందికి స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో శిక్షణ నిర్వహించారు. ప్రస్తుత రబీ సీజన్లో రైతులు సాగు చేసే పంటను 337 ఆర్‌బికె పరిధిలో నిర్వహిస్తున్న 239 కొనుగోలు కేంద్రాల ద్వారా 4.56 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకున్నామని పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ ఎ.కుమార్ పేర్కొన్నారు. పౌర సరఫరాలు, తూనికలు కొలతలు, వ్యవసాయ, మార్కెటింగ్, డిఆర్‌డిఎ 2022-23 రబీ ధాన్యం సేకరణపై సమన్వయ శాఖల క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బందితో మొబైల్ యాప్, తదితర అంశాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎం కుమార్ మాట్లాడారు. మద్దతు ధర, తూకం విషయంలో దళారులు లేకుండా చూడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మొబైల్ యాప్‌లో ఎప్పటికప్పుడు వివరాలు నమోదు చేయాలన్నారు. జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.మాధవరావు మాట్లాడుతూ, రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి పంట సాగు విషయంలో అండగా నిలుస్తోందన్నారు. రైతుకు కనీస మద్దతు ధర అందించే క్రమంలో దళారులు, మిల్లర్లు, థర్డ్ పార్టీ వ్యక్తుల ప్రమేయం లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి పి.ప్రసాదరావు మాట్లాడుతూ సాగు, పంట కోత కోసే సమయం నుంచి, ఆరబెట్టే వరకు, తదుపరి ఆర్‌బికె ద్వారా అమ్మే వరకు ప్రతి దశలో రైతుకు గిట్టుబాటు కల్పించాలన్నారు. ఇందుకు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈ మొత్తం ప్రక్రియను జెసి ప్రత్యేక పర్యవేక్షణలో జరుగుతున్న దృష్ట్యా ఎటువంటి డివియేషన్ రాకుండా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని కోరారు. ఆర్‌బికెలతో ఒక వేబ్రిడ్జిని అనుసంధానం చేస్తామన్నారు. జిల్లా, డివిజన్, మండల స్థాయిలో కంట్రోల్ రూంలను ఏర్పాటు చేసి ఏ ఏ ఆర్‌బికె పరిధిలో ఎంత మేర ధాన్యం అమ్మకాలు జరిగాయో గుర్తించాల్సి ఉంటుందన్నారు. సమావేశంలో జిల్లా సహకార సంస్థ అధికారి నాగభూషణం, ఎఎస్‌ఓ త్రినాథరావు, క్షేత్ర స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనురాధ విజయంపై హర్షం

ప్రజాశక్తి - ధవళేశ్వరం

ఎంఎల్‌సి ఎన్నికల్లో పంచుమర్తి అనురాధ విజయం పట్ల రాజమహేంద్రవరం పద్మశాలి సంక్షేమ సంఘం గౌరవ సలహాదారు యెర్రమోతు ధర్మరాజు హర్షం వ్యక్తం చేశారు. కార్మిక, కర్షక, ఉద్యోగ, ఉపాధ్యాయ, ప్రభుత్వ పింఛనుదారులను అష్ట కష్టాలకు గురిచేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నిరంకుశ విధానాలకు ఈ విజయం నిదర్శనమన్నారు. సొంత పార్టీ శాసనసభ్యులూ అవమానాలకు గురికావడం, అధికారం చేపట్టినప్పటి నుంఇచ రాష్ట్ర అభివృద్ధి కంటే కక్ష రాజకీయాలకే పాలన సాగించడం మండలి ఎన్నికలకు అద్దం పడుతున్నాయని ధర్మరాజు పేర్కొన్నారు.

ఘనంగా దొమ్మేటి జయంతి

ప్రజాశక్తి - చాగల్లు, కడియం

శెట్టిబలిజ, గౌడ సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు దొమ్మేటి వెంకటరెడ్డి 170వ జయంతి చాగల్లు, కడియం మండలాల్లో ఘనంగా నిర్వహించారు. చాగల్లు ఒల్లగుంట శ్రీ రాజరాజేశ్వరి బిసి కమిటీ హాల్లో మండల శెట్టిబలిజ, గౌడ సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. కడియం బిసి కాలనీలో దొమ్మేటి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిసి శెట్టిబలిజ సంఘం చేస్తున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాసరి శేషగిరి, పెద్దలు దాసరి నాగేంద్రకుమార్, వనుం సూరిబాబు, గుత్తుల వాసు, లావేటి రమేష్, గుత్తుల శ్రీనివాస్, గుత్తుల శ్రీను, యువకులు కొప్పిశెట్టి వెంకట సురేష్, గుత్తుల సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు ఘన నివాళి

భగత్ సింగ్ వర్ధంతిని జిల్లాలో పలుచోట్ల ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహాలకు చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాగడాల ప్రదర్శనలు, రక్తదాన శిబిరాలను నిర్వహించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

రాజమహేంద్రవరంలోని ఐదుబళ్ల మార్కెట్ సెంటర్‌లో భగత్‌సింగ్ విగ్రహం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి అరుణ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ స్ఫూర్తితో పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాడాలని, ప్రభుత్వ రంగ సంస్థలను విదేశీ, స్వదేశీ కార్పొరేట్ శక్తులకు దోచిపెట్టె మోదీ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. భగత్ సింగ్ పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమన్నారు. నేడు దేశంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం భగత్‌సింగ్ ఆశయాలకు తూట్లు పొడుస్తుందన్నారు. దేశంలో ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని విదేశీ స్వదేశీ ధారాధత్తం చేస్తుందన్నారు. దేశ సహజ వనరులను కారు చౌకగా కార్పొరేట్లకు కట్టబెడుతున్నారని ఉన్నారు. భారత వ్యవసాయ రంగాన్ని సైతం కట్టబెట్టాలని ప్రయత్నాన్ని దేశ రైతాంగం తిప్పి కొట్టారన్నారు. భగత్ సింగ్ స్ఫూరితో ఈ పోరాటం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ, కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేకి విధానాలకు నిరసనగా భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర్ కార్యదర్శి బి.పవన్, ఐద్వా జిల్లా కార్యదర్శి పి.తులసి, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజు లోవ, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి ఎన్.రాజా, డివైఎఫ్‌ఐ నాయకులు టి.రాజేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ఎస్.మూర్తి, కర్రి రామకృష్ణ, ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షులు వి.రాంబాబు, మరియు ఉమామహేశ్వరరావు, అప్పల నరసయ్య, రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

నందం గనిరాజు సెంటర్‌లో ప్రజా సంఘాల కాగడాల ప్రదర్శన

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన.

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా నందం గనిరాజు సెంటర్లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. అంతకుముందు భగత్ సింగ్, రాజగురు, సుఖదేవ్ చిత్ర పటానికి ఇన్సూరెన్స్ ఉద్యోగుల సంఘం సౌత్ సెంట్రల్ జోన్ అధ్యక్షులు ఎ.సతీష్, యూ.టి.ఎఫ్.జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.శరీఫ్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత స్వతంత్ర ఉద్యమంలో భగత్ సింగ్ పాత్ర అనలేనిదన్నారు. అతి చిన్న వయసులోనే దేశంలో ఉన్న సమస్యలను అధ్యయనం చేసి వాటికి పరిష్కార మార్గాలను కూడా చెప్పారన్నారు. దేశాన్ని పట్టి పిలుస్తున్న బ్రిటిష్ పాలనకు అంత మన్నించడానికి దేశ ప్రజలందరినీ పోరాటానికి సిద్ధం చేశారని తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని అన్నారు. నేటి యువత, దేశ ప్రజలు భగత్ సింగ్ స్ఫూర్తితో నేటి పాలకులు అవలంబిస్తున్న కార్మిక ఉద్యోగ రైతు ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు సిఐటియు, ఎస్‌ఎఫ్‌ఐ, యుటిఎఫ్, రాజమహేంద్రి ఆలోచన వేదిక, డివైఎఫ్‌ఐ, ఐద్వా, ఇన్సూరెన్స్ ఉద్యోగులు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **రాజానగరంలో** భగత్ సింగ్, సుఖదేవ్ రాజు గురు లు 92వ వర్ధంతిని అఖిల భారత రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. భగత్ సింగ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళ్లు అర్పించారు. జిల్లా అధ్యక్షులు జె సత్తిబాబు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు సంఘం డివిజన్ నాయకులు వరుకుర్తి వీరలక్ష్మి,తుమ్మల కళావతి, నక్క లక్ష్మి పాల్గొన్నారు. **సీతానగరంలో** సిపిఐఎంఎల్ రాష్ట్ర కమిటీ సభ్యులు,తూర్పుగోదావరి జిల్లా కార్యదర్శి పలివెల వీరబాబు ఆధ్వర్యంలో భగత్ సింగ్ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులరిపంచారు. **చాగల్లు** డిపో వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ఎస్.మూర్తి పాల్గొని మాట్లాడారు. హమాలి నాయకులు బొల్లిపో రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు ఎం.సుందర్ బాబు మాట్లాడుతూ భగత్‌సింగ్ మరణం భారత స్వాతంత్రోద్యమం కొనసాగింపుకు సాయపడేలా వేలాది మంది యువకుల్లో స్ఫూర్తిని నింపిందన్నారు. ఈ కార్యక్రమంలో చింతలపూడి వెంకటేశ్వరరావు, చింతలపూడి శ్రీను, ప్రత్తిపాటి రాంబాబు, డి.వెంకటేశు ఆర్.మునేశ్వరరావు, ముత్యాల రామకృష్ణ, డిపో సభ్యులందరూ పాల్గొన్నారు. **దేవరపల్లి** మండలం దుద్దుకూరులో భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల వర్ధంతిని ప్రగతి శీల కార్మిక సమైక్య ఆధ్వర్యంలో నిర్వహించారు. లారీ వర్కర్స్ యూనియన్ ఆఫీస్ వద్ద భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల కార్మిక సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు ఎస్కే. మస్తాన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో లారీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు ఆకాష్ ఎం నాగు కార్మికులు తదితరులు పాల్గొన్నారు. **గోపాలపురంలో** ఎఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతలపూడి సునీల్, సిపిఐ ఏరియా కార్యదర్శి ఆచంట సత్యనారాయణ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ వర్ధంతిని నిర్వహించారు. భగత్ సింగ్ యొక్క జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కె.సంతోష్, సిహెచ్ సురేష్, కె. శంకర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు. **నిడదవోలులో** భగత్ సింగ్. రాజ్ గురు. సుఖదేవ్‌ల వర్ధంతిని నిర్వహించారు సిపిఎం నాయకుల జువ్వల రాంబాబు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జి.డానియేల్, వై.శ్రీనివాస్, ఉస్మాన్, గోపీ, జి.ప్రసన్నకృష్ణ, డొంకా రమేష్. రసూల్ ఖాన్, రాఘవ, నాని తది తరులు పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మోర్త ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలలువేసి, నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ఎస్. కార్తీక్ మాట్లాడారు. **తాళ్లపూడి** మండలం రాగోలపల్లి ఎంపిపి పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో హెచ్ఎం దున్నా దుర్గారావు మాట్లాడారు. అమరవీరుల త్యాగాలను వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది ఆయా కుమారి వరలక్ష్మి విద్యార్థులు పాల్గొన్నారు. **కడియంలో** నిర్వహించిన కార్యక్రమంలో సిఐ తిలక్ పాల్గొని మాట్లాడారు. భగత్ సింగ్ కమిటీ అధ్యక్షులు తమ్మిశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక బొబ్బిలి బ్రిడ్జి సెంటర్లో ఉన్న భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల త్యాగాలు నేటి యువతకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. తమ్మిశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ భగత్ సింగ్ వందవ వర్ధంతికి కడియంలో భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేసి వైభవంగా ఉత్సవాలు జరుపుతామన్నారు. ఈ కార్యక్రమంలో కడియం ఎస్ఐ సుమన్, చుక్కల రమణ, చెళ్లపిళ్ల కమిటీ అడపా సుబ్రహ్మణ్యం, ఆకుల సూర్యనారాయణ, బొర్రా రామకృష్ణ, సాకా సతీష్, కళ్యాణపు సూరిబాబు, బడిగంటి సూర్యనారాయణ, తుమ్మా రాజు పాల్గొన్నారు.

భగత్‌సింగ్‌కు నివాళులర్పిస్తున్న సిపిఎం జిల్లా కార్యదర్శి అరుణ్ తదితరులు

కార్టూన్‘నిజం’

మూడో సారి గెలిపించడయ్యా.. అప్పుడు వింటారు సారు..!!!

ఎస్‌కెఆర్ కళాశాలలో ఆక్వా కల్చర్‌పై వెబినార్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

శ్రీమతి కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ ఆక్వాకల్చర్‌పై జాతీయస్థాయి వెబినార్‌ను జంతుశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవకుమారి హాజరై మాట్లాడారు. వెబినార్‌లో ముఖ్య అంశాలను వివరించారు. ఈ వెబినార్‌లో విశాఖ ఆంధ్ర యూనివర్శిటీ ప్రొఫెసర్ యు.షమీమ్, పాలసీ ఎనలిస్ట్ రాజ్ దీప్ ముఖర్జీ, ఒడిశాకు చెందిన డాక్టర్ సిహెచ్ మంజులత తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జంతుశాస్త్ర విభాగాధిపతి సిహెచ్ ప్రియాంక, అధ్యాపకులు జి.దివ్యశ్రీ డాక్టర్ పిఎస్ సిహెచ్ పి.దీపికరాణి, ఎం.కాస్మా, ఇ.విజయభారతి, ఎం.షారోన్ మాధురి పాల్గొన్నారు. వారిని కళాశాల ప్రత్యేక అధికారి డాక్టర్ సిహెచ్.కృష్ణ అభినందించారు.

25న ‘సవిస్కార 2కె23’

ప్రజాశక్తి - రాజానగరం

ఆదికవి నన్నయ యూనివర్సిటీ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ విభాగం ఆధ్వర్యంలో ఈ నెల 25న ‘సవిస్కార 2కె23’ పేర మేనేజ్‌మెంట్ ఫెస్ట్‌ను నిర్వహిస్తున్నారు. ఈ మేరకు ముద్రించిన బ్రోచర్‌ను విసి జివిఆర్.ప్రసాదరాజు గురువారం ఆవిష్కరించారు. విసి మాట్లాడుతూ ఈ ఫెస్ట్‌ను ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని మేనేజ్‌మెంట్ విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థుల్లోని కమ్యూనికేషన్ స్కిల్స్, ఆర్గనైజింగ్ స్కిల్స్, డెసిషన్ మేకింగ్ వంటి నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఇది ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ టి.అశోక్, ప్రిన్సిపల్ ఎస్.టేకి, డాక్టర్ ఎన్.ఉదయభాస్కర్, డాక్టర్ పి.ఉమమహేశ్వరిదేవి, డాక్టర్ జి.రాజేంద్రప్రసాద్, డాక్టర్ ఎ.శ్రీపద్మవల్లి, డాక్టర్ జి.అలీస్‌జాయ్, డాక్టర్ ఎం.రమేష్, డాక్టర్ ఎం.అమ్మిరెడ్డి, డాక్టర్ జె.రవిశంకర్, డాక్టర్ ఐ.సత్యనారాయణరాజు, తదితరులు పాల్గొన్నారు.

వృద్ధాశ్రమానికి సామగ్రి వితరణ

ప్రజాశక్తి -దేవరపల్లి

ఉగాదిని పురస్కరించుకొని మానవతా సంస్థ ఆధ్వర్యంలో సంస్థ ఛైర్మన్ బలుసు సత్యనారాయణ దేవరపల్లిలో ఉన్న జై కిసాన్ యువజన సేవా సంఘం వృద్ధాశ్రమానికి బుధవారం రూ.10వేల విలువైన మిక్సీలు, జార్లు, గ్రైండర్, ప్రెషర్ కుక్కర్‌లను అందజేశారు. వీటితోపాటు వృద్ధాశ్రమంలో గల వృద్ధులకు పులిహోర, ఉగాది పచ్చడి, స్వీట్లను పంచారు. ఈ కార్యక్రమంలో మండల మానవత సంస్థ ఛైర్మన్ బలుసు సత్యనారాయణ, ఉపాధ్యక్షులు పప్పు రామారావు, కార్యదర్శి నాగేశ్వరరావు డైరెక్టర్ ఆచంట సుభాష్ చంద్రబోస్ వై.సత్యనారాయణ జై కిసాన్ వృద్ధాశ్రమ నిర్వాహకుడు దెయ్యాల భీమరాజు తదితరులు పాల్గొన్నారు

ముక్కామలలో లేగ దూడల ప్రదర్శన

ప్రజాశక్తి - పెరవలి

మండలం ముక్కామల గ్రామీణ పశు వైద్యశాలలో గురువారం జిల్లా పశు సమర్ధక శాఖ పశు గణాభివద్ధి శాఖ ఆధ్వర్యంలో లేగ దూడల ప్రదర్శన నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా పశు వైద్యులు డాక్టర్ ఎస్‌టిజి.సత్య గోవింద్, ఇడిఎల్‌డిఎ జి.జేసురత్నం ముఖ్యఅతిథులుగా విచ్చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ పశువులకు అనారోగ్య పరిస్థితి వచ్చినప్పుడు రైతులు 1962 నెంబర్‌కు ఫోన్ చేస్తే మొబైల్ వాహనం వచ్చి వైద్య సాయం అందిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మొబైల్ వాహనాన్ని స్థానిక కె.సీతారాంప్రసాద్ ప్రారంభించారు. మట్టా రాంబాబు దూడలు చాంపియన్‌షిప్‌ను అందుకున్నాయి. సింగంశెట్టి శ్రీను దూడలు మొదటి, కంఠమణి సుబ్బారావు దూడలు రెండు, గండేపల్లి రామకృష్ణ దూడలు మూడు, తుట్టగుంట అచ్చుతరామయ్య దూడలు నాలుగో స్థానంలో నిలిచాయి. అనంతరం విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో పెరవలి, ఉండ్రాజవరం, ఖండవల్లి పశు వైద్యులు సల్మా, వి.చరణ్, శ్రీనివాసవర్మ సర్పంచ్ కేతా త్రిమూర్తులు, వైస్ ఎంపిపి వేండ్ర శ్రీనివాస్, గండేపల్లి రామకృష్ణ, లయన్స్ క్లబ్ అధ్యక్షులు అరిగెల అరుణకుమారి తదితరులు పాల్గొన్నారు

సర్పంచ్ ‘నార్ని’కి పలువురి పరామర్శ

ఉండ్రాజవరం : పితృ వియోగంతో బాధపడుతున్న కె.సావరం సర్పంచ్ నార్ని రామకృష్ణను పలువురు ప్రముఖులు గురువారం పరామర్శించారు. ఆయన తండ్రి నార్ని తాతాలు ఇటీవల మరణించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి వంక రవీంద్రనాథ్ రామకృష్ణను పరామర్శించారు. తాతాలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆశయ సాధనకు కషిచేసి, గ్రామ అభివద్ధికి తోడ్పడాలన్నారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. పరామర్శించిన వారిలో జనసేన తణుకు నియోజకవర్గ ఇన్‌ఛార్జి విడివాడ రామచంద్ర రావు, వైసిపి సీనియర్ నాయకులు ఎస్ఎస్.రెడ్డి, తణుకు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కర్రి గంగాధరఅప్పారావు, తణుకు ఎఎంసి మాజీ డైరెక్టర్ కాకర్ల జయరాజ్, గోపిరెడ్డి చిన్నారావు, నిడదవోలు జనసేన నాయకులు రంగా రమేష్, తాడిపర్రు సర్పంచ్ కరుటూరి నరేంద్రబాబు, కె.సావరం ఉప సర్పంచ్ కసిరెడ్డి ధనలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు కాకర్ల కరుణాకర్, మాజీ సర్పంచ్ బసవ గణేష్, చివటం ఎంపిటిసి సభ్యులు వేముల సత్యనారాయణ, దంగేటి వెంకటేశ్వరరావు, ఎ.సూర్యనారాయణ తదితరులు ఉన్నారు.

నివాళులర్పిస్తున్న ఎంఎల్‌సి రవీంద్రనాథ్ తదితరులు

ప్రయివేట్ స్కూళ్ల్‌లో 25 శాతం సీట్లకు మార్గదర్శకాలు

ప్రజాశక్తి - కాకినాడ

ఉచిత నిర్బంధ విద్యాహక్కు చట్టం క్రింద ప్రయివేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో ఎస్సి, ఎస్టి బలహీన వర్గాలు, ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న వర్గాల పిల్లలకు 25 శాతం సీట్ల కేటాయింపు కింద 2023-24 విద్యా సంవత్సరానికి ఒకటో తరగతిలో విద్యార్థుల ప్రవేశం కొరకు అర్హులైన కుటుంబాలు ఏప్రిల్ 10వ తేదీ లోపున విద్యాశాఖ వెబ్ సైట్ http://cse.ap.gov.in ద్వారా దరఖాస్తులను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఒక ప్రకటనలో కోరారు. ఈ మేరకు ఈ నెల 4వ తేదీన రాష్ట్ర ప్రభుత్వ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం ప్రయివేట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో (ఐబి, ఐసిఎస్ఇ, సిబిఎస్ఇ, స్టేట్ సిలబస్) 25 శాతం సీట్లలో ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న వర్గాలకు (అనాధ పిల్లలు, హెచ్ఐవి బాధిత పిల్లలు, దివ్యాంగులు) చెందిన పిల్లల కోసం 5 శాతం సీట్లు, ఎస్సిలకు 10 శాతం, ఎస్టిలకు 4 శాతం, బలహీన వర్గాలు (బిసి, మైనారిటీ, ఒసి) చెందిన పిల్లలకు 6 శాతం సీట్లు కేటాయించినట్లు తెలిపారు. బలహీన వర్గాలకు చెందిన పిల్లల కుటుంబ వార్షిక ఆదాయ పరిమితిని గ్రామీణ ప్రాంతాల్లో రూ.లక్షా 20 వేలు గాను, పట్టణ ప్రాంతాల్లో రూ.లక్షా 44 వేలుగాను అర్హతగా నిర్ణయించారని తెలిపారు. ఐబి, ఐసిఎస్ఇ, సిబిఎస్ఇ ఈ సిలబస్ అనుసరించే పాఠశాలల్లో ప్రవేశం కోరే విద్యార్థి 1.4.2023 నాటికి, స్టేట్ సిలబస్ అనుసరించే పాఠశాలల్లో ప్రవేశం కోరే విద్యార్థి 1.6.2023 నాటికి 5 సంవత్సరాల వయస్సు నిండి ఉండాలని తెలిపారు. అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు తమ నివాస ప్రదేశానికి ఒకటి నుండి 3 కిమీ దూరంలో గల ప్రయివేట్ పాఠశాలలో 2023-24 విద్యాసంవత్సరానికి ఒకటో తరగతిలో తమ పిల్లల ప్రవేశానికి పైన తెలిపిన వెబ్ సైట్ ద్వారా ఏప్రిల్ 10వ తేదీ లోపున రిజిస్టర్ చేసుకోవాలని కలెక్టర్ కోరారు. గ్రామ, వార్డు సచివాలయ డేటా ప్రకారం విద్యార్థుల అర్హత నిర్ధారణ ప్రక్రియను ఏప్రిల్ 13 నుండి 17వ తేదీ వరకూ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఏప్రిల్ 18వ తేదీన లాటరీ ద్వారా మొదటి విడత సీట్ల కేటాయింపు చేసి 19వ తేదీ నుండి 25వ తేదీ వరకూ ప్రవేశాలను ధ్రువీకరిస్తారన్నారు. తదుపరి ఏప్రిల్ 29వ తేదీన రెండవ విడత సీట్ల కేటాయింపు లాటరీ నిర్వహించి మే ఒకటో తేదీ నుండి 5వ తేదీ వరకూ విద్యార్థుల ప్రవేశాలను ధ్రువీకరిస్తారని తెలిపారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల కొరకు తమ దగ్గరలోని గ్రామ, వార్డు సచివాలయంలో గాని, మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో గాని సంప్రదించాలని, అర్హులైన కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తమ ప్రకటనలో కోరారు.

నేరాలు ఘోరాలు

గంజాయి కేసులో ముగ్గురు అరెస్ట్

ప్రజాశక్తి -రౌతులపూడి:

రౌతులపూడి శివారుణ బుధవారం గంజాయి రవాణా చేస్తున్న ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నామని ప్రత్తిపాడు సిఐ కిషోర్ బాబు గురువారం తెలిపారు మహ్మద్ సోహెల్, పల్లా వరహాలు బాబు, ఉప్పటి వెంకటేష్‌లను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు సయ్యద్ ఉద్దీన్ అనే ముత్తు పరారీలో ఉన్నాడని తెలిపారు. అన్నవరం ఎస్ఐ శోభన్ కుమార్ రెవెన్యూ ఉమ్మిడిగా నిర్వహించిన ఈ దాడుల్లో 22 కేజీల గంజాయి మూడు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు.

వెండి వస్తువులు చోరీ

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

కామనగరువు గ్రామానికి చెందిన సిరిగిబత్తిన సంజీవ కుమార్ ఇంట్లో కొన్ని వెండి వస్తువులు చోరీకి గురైనట్లు రూరల్ సిఐ కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సంఘటనకు సంబంధించి అమలాపురం తాలూకా ఎస్ఐ ఎ.వరదేశ్ అన్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంజీవ కుమార్ సోదరుడు మరణించగా వారు ఇంటిని ఖాళీ చేయవలసి రావడంతో గత సంవత్సరం డిసెంబర్ నెల్లో ఖాళీ చేశారు. కొన్ని వెండి వస్తువులు ఇనుప బీరువాలో భద్రపరిచి బీరువాకీ, ఇంటికి తాళం వేసి అప్పటి నుంచి వేరే చోట నివాసం ఉంటున్నారు. గురువారం సంజీవ్ కుమార్ అతని భార్య ఇద్దరు పని వారితో ఇంటిని శుభ్రం చేయడానికి రాగా ప్రధాన ద్వారం తాళం పగలగొట్టి ఉండడం గమనించి కంగారుగా లోపలికి వెళ్లి చూడగా ఇనుప బీరువాలోని సుమారు రూ.30వేలు విలువ చేసే 1.5 కేజీల వెండి వస్తువులు చోరీకి గురైనట్లు గమనించారు. విషయాన్ని పోలీసులకు తెలియజేయడంతో కేసు నమోదు చేశారు. దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

డిసిసిబి మాజీ చైర్మన్ 'ఆకాశం' మృతి

ప్రజాశక్తి - కాట్రేనికోన

శ్రీరామచంద్రమూర్తి(ఫైల్)

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ మాజీ చైర్మన్ ఆకాశం శ్రీరామ చంద్ర మూర్తి (కన్నబాబు) (71) బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. ముమ్మిడి వరం టిటిఆర్ నగర్ లోని ఆయన స్వగృహంలో శ్రీరామచంద్రమూర్తి బుధవారం ఉదయం మాట్లాడుతూ గుండెపోటు గురై పడి పోయారు. దీంతో ఆయనను మెరుగైన వైద్యం కోసం కిమ్స్ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. శ్రీరామ చంద్రమూర్తికి భార్య కనకదుర్గ, కుమారుడు కుమార్తె ఉన్నారు. ఆయన భౌతికకాయాన్ని అమలాపురం స్వగ్రామమైన కందికుప్పకు తరలించారు. అంత్యక్రియలు గురువారం నిర్వహించారు. ఆయన మృతికి పలువురు సంతాపం తెలిపారు.

హేమలత భర్త రమేష్ ఇంటి వద్ద ఆందోళన చేస్తున్న దృశ్యం

బాధితురాలికి న్యాయం చేయాలని ఐద్వా ఆందోళన

ప్రజాశక్తి - ఉప్పలగుప్తం

పెళ్లి చేసుకుని కొన్ని రోజుల కాపురం చేసే తనకు నచ్చలేదంటూ గెంటేసిన భార్యకు న్యాయం చేయాలంటూ ఐద్వా ఆధ్వర్యంలో భర్త ఇంటి వద్ద గురువారం ఆందోళన చేపట్టారు. దీనికి సంబంధించిన వివరాలు ఇవి.. అమలాపురం రూరల్ మండలం బండారులంకకు చెందిన ఐ.హేమలత డిగ్రీ వరకు చదువుకుంది. 2018లో భీమనపల్లి పంచాయతీ సూదాపాలెం కు చెందిన ఇళ్ల రమేష్ తో పెద్దల సమక్షంలో వివాహం కుదిరింది.కొన్ని కారణాలవల్ల పెళ్లి వాయిదా పడి 2020 డిసెంబర్ 24న హేమలత రమేష్ లకు వివాహం జరిగింది. 48 రోజులు హేమలతతో కాపురం చేసిన రమేష్ అనంతరం తనకు పెళ్లి ఇష్టం లేదని నాకు నచ్చలేదంటూ హేమలతను పుట్టింటికి పంపి తాను హైదరాబాదు లో ఉంటున్నాడు. బాధితురాలు హేమలత ఐద్వా ను ఆశ్రయించడంతో హేమలత భర్త రమేష్ ఇంటి వద్ద ఐద్వా మహిళలు ఆందోళనకు దిగి హేమలతకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆందోళనలో ఐద్వా సంక్షేమ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఎండి అమీదా, టి.నాగలక్ష్మి,గ్రామ కమిటీ సభ్యులు రాయుడు గౌరీ,గుత్తుల తేజకుమారి, డి. దుర్గాభవాని, వి.దుర్గ, ఆర్.దేవి, వి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో అంగన్ వాడీ టీచర్ మృతి

ప్రజాశక్తి - కాట్రేనికొన

తీర ప్రాంత గ్రామమైన పల్లం అంగన్ వాడీ టీచర్ గెద్దం అనంత లక్ష్మి (47) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతు స్వగహంలో కన్ను మూశారు. ఆమె స్వగ్రామమైన డ్యామ్ సెంటర్ లోను, అంగన్ వాడీ సెంటర్, పల్లం లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆమెకి భర్త, కుమారుడు, సమార్తె ఉన్నారు. అంగన్‌వాడీ టీచర్ అనంత లక్ష్మి మృతికి సిఐటియు జిల్లా నాయకులు జి.దుర్గాప్రసాద్, నాయకులు రాంబాబు, మోహన్ రావు, పల్లం సర్పంచ్ మల్లాడి వీర బాబ్జి, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు రమణి, తులసి అంగన్‌వాడీ కార్యకర్తలు సంతాపం తెలిపారు.

దాబాలో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక బైపాస్ రోడ్డు రాజారత్న జంక్షన్ లోని హనుమాన్ దాబాలో గురువారం ఉదయం అగ్ని ప్రమాదం జరిగింది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు మండపేట అగ్నిమాపక అధికారి జె. హనుమంతరావు ఆధ్వర్యంలో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్ కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని రూ. 60వేల నష్టం ఉంటుందని అగ్నిమాపక అధికారి తెలిపారు.

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న మంత్రి రాజా, ఎంపీ గీత

రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - కోటనందూరు

తుని మండలంలో ఎస్ అన్నవరం నుండి పైడిపాల గ్రామం వరకు 10 కిలోమీటర్ల దూరం తారు రోడ్డు నిర్మాణానికి బుధవారం రోడ్లు భవనాల శాఖ మంత్రి దాడిశెట్టి రాజా, ఎంపీ వంగా గీత శంకుస్థాపన చేశారు. ఈ రహదారి నిర్మాణానికి రూ.18 కోట్ల యించినట్లు మంత్రి తెలిపారు. కార్యక్ర మంలో మండల అధ్యక్షులు బొప్పన రాము, ఉపాధ్యాయులు సోడిశెట్టి సత్య నాగేశ్వరరావు, మున్సిపాలిటీ చైర్మన్ ఏలూరు సుధా రాణి, కోఆప్షన్ సభ్యులు ఏలూరు బాలు, జడ్పీటీసీ సభ్యురాలు పోతల సూర్యమణి, రేలంగి రమణ గౌడ్, షేక్ క్వాజా పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - పెద్దాపురం

విద్యార్థి దశ నుండి సంపూర్ణ పోషకాహారం పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని పెద్దాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు ఎసిడి పిఓ ఎ.జ్యోతి అన్నారు. గురువారం స్థానిక శ్రీవీర్రాజు హైస్కూల్లో హెచ్ఎం కె.వి లక్ష్మీ నారాయణ అధ్యక్షతన జరిగిన పోషన్- పక్వాడ అవగాహన సదస్సులో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగించారు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, రోజువారి తీసుకోవలసిన ఆహారం, తృణధాన్యాల ప్రాముఖ్యత వంటి అంశాలను వివరించారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో పోషక విలువలతో కూడిన ఆహారం ఎంతో అవసరమన్నారు. పట్టణ పరిధిలో పాఠశాలల్లో,అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషక విలువలతో కూడిన ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. సదస్సులో సూపర్వైజర్లు పీవీ రమణమ్మ,ఉమాదేవి 15 కేంద్రాల అంగన్‌వాడీ వర్కర్లు,హెల్పర్లు పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

కామాక్షి వీరబ్రహ్మేంద్రస్వామి కార్పెంటర్స్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో స్థానిక శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో గురువారం పేదలకు వస్త్రాల పంపిణీ చేశార అసోసియేషన్ నాయకులు వేముల అర్జునరావు, గుమ్మరేగుల రమణ, ఎ.బ్రహ్మం, అర్జునరావు, టి. నాగ బాబు, కుప్పిల సురేష్,అవుపాటి రవి,యండమూరి చక్ర రావు, పాల్గొన్నారు.

'జగన్‌పై వైసిసి ఎంఎల్‌ఎలకే నమ్మకం లేదు'

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

జగన్‌రెడ్డిపై రాష్ట్ర ప్రజలతో పాటు వైసిపి ఎమ్మెల్యేలకు కూడా నమ్మకం లేదని ఎంఎల్‌సి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి పంచుమర్త అనురాధ విజయం సాధించడంతో రుజువైందని కాకినాడ జిల్లా అధ్యక్షుడు జ్యోతుల నవీన్, కాకినాడ సిటీ మాజీ ఎంఎల్‌ఎ వనమాడి కొండబాబు అన్నారు. గురువారం జిల్లా పార్టీ కార్యాలయం నుంచి ఓ ప్రకటన విడుదల చేశారు. మొన్న జరిగిన గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలలో టిడిపి అభ్యర్థులు విజయం సాధించడం నేడు ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి అనురాధ 23 ఓట్లతో నెగ్గడంతో ఎంఎల్‌ఎలకు జగన్‌పై ఉన్న వ్యతిరేకత అర్థమవుతుందిన్నారు.

వచ్చే ఎన్నికల్లో టిడిపి విజయం తథ్యం

త్వరలోనే టిడిపి అధికారంలోకి వస్తుందని జిల్లా మత్స్యకార నాయకుడు శేరు చిన్నా జోస్యం చెప్పారు. జగన్నాధపురం ఏటిమొగలోని నూకాలమ్మ అమ్మవారి ఆలయం వద్ద స్థానికులు నిర్వహించిన ఉత్సవంలో పాల్గొన్నారు. అనంతరం దాదాపు 1000 మంది మహిళలకు చీరలను చిన్నా అందజేశారు.

గండేపల్లిలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద టిడిపి శ్రేణుల సంబరాలు

రాబోయే ఎన్నికల్లో టిడిపి గెలుపు ఖాయం

ప్రజాశక్తి - గండేపల్లి

రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలవడం ఖాయమని దానికి నిదర్శనమే ఎంఎల్‌సి గెలుపు అని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్రావు జిల్లా ఉపాధ్యక్షులు కోర్టు సాయి తేజ అన్నారు. ఎంఎల్ఎ కోటా ఎంఎల్‌సి ఎన్నికల్లో టిడిపి అభ్యర్థి అనురాధ గెలుపుపై గండేపల్లి టిడిపి శ్రేణులు బుధవారం రాత్రి జాతీయ రహదారి పక్కన ఎన్‌టిఆర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు ఎలమాటి కాశి , వెంపాటి రాజు, ఇప్పర్ల బాబి, వెంపాటి సతీష్, రెడ్డి సుబ్బారావు, పసుమర్తి సుబ్రమణ్యం, పసుమర్తికృష్ణ పాల్గొన్నారు.

రాజబ్బాయిని సన్మానిస్తున్న సాగో రైతులు

రాజబ్బాయికి రైతుల సన్మానం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం రాయ భూపాలపట్నంకు చెందిన సాగో మిల్లు యజమాని ముత్యాల వీరభద్రరావు (రాజబ్బాయి)ని గురువారం సాగో మిల్లు ప్రాంగణంలో కర్ర పెండలం దుంప రైతులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కర్ర పెండలం దుంప రైతులు మాట్లాడుతూ ఈ ఏడాది కర్ర పెండలం దుంప పంట పుట్టు (225 కేజీలు) రూ.1300లకు కూడా సాగో మిల్లర్స్ కొనేందుకు సిద్ధపడకపోవడంతో కర్రపెండలం రైతులందరూ ఈ ఏడాది దుంప పంటకు గిట్టుబాటు ధర రాక నష్టపోతామని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమయంలో పుట్టు దుంపకు రూ 1500 రేటు ప్రకటించి ఈ ధరతో దుంప పంటను కొనేందుకు నిర్ణయించిన సాగో మిల్లు యజమాని రాజబ్బాయిని కర్ర పెండలం దుంప రైతులందరూ సన్మానించారన్నారు. కార్యక్రమంలో దుంప రైతులు ఉండవిల్లి పద్మరాజు, బొడ్డు శ్రీను, పెంకే గోగయ్య, పెంకే బొజ్జయ్య, కల్లూరి సత్తిబాబు, కావూరి వెంకటరమణ, త్సలికి సాయిబాబు, సానిపిని సురేష్ పాల్గొన్నారు.

ఘనంగా వెంకటరెడ్డి విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - కాజులూరు

కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి 170వ జయంతిని పురస్కరించుకుని గురువారం మండలంలోని దుగ్గుదూరు శెట్టిబలిజపేట పెద్దల ఆధ్వర్యంలో శెట్టిబలిజ సంఘ వ్యవస్థాపకుడు వెంకటరెడ్డి విగ్రహాన్ని శెట్టిబలిజ పేటల పెద్ద కట్టా సత్యనారాయణ ఆవిష్కరించారు. శెట్టిబలిజ సంఘం నామకరణం చేసి సంఘాన్ని స్థాపించి 100 సంవత్సరాల పూర్తైన సందర్భములో విగ్రహ ఏర్పాటుకు స్థలదాతయిన మేడిశెట్టి వీరవెంకట సత్యనారాయణను అభినందించారు. కార్యక్రమంలో స్థానిక నేతలు పితాని అన్నవరం వనము వీరబ్రహ్మం రాయుడు లీలా శంకర్ కుడిపూడి కొండ ఇజ్రాయిల్ రాయుడు కొండ పలువురు శెట్టిబలిజ పెద్దలు పాల్గొన్నారు.

యానాం వార్తలు

మత్స్యకారులకు వేట నిషేధ పరిహారం పెంపు

ప్రజాశక్తి - యానాం

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఏ అశోక్

యానాం,పుదుచ్చేరి,మహే,కరైకల్ లలో ఉన్న మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో ఇచ్చే పరిహారాన్ని రూ.5,500 నుంచి 6,500 పెంచుతూ ఎల్జి తమిళ్ సై సౌందరాజన్ ఆదేశాలు జారీ చేశారని ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ తెలిపారు.ఈ మేరకు గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వద్ధాప్య పెన్షన్ సైతం రూ.2,500 నుంచి రూ.3,000కు పెంచుతూ ప్రభుత్వం ఇప్పటికే నిర్ణయం తీసుకుందని తెలిపారు. అదేవిధంగా యానాంలో ఓటర్ కార్డుకు ఆధార్ నెంబర్ అనుసంధాన ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన కోరారు. మత్స్యకారులకు వేట నష్టపరిహారం పెంపు చేసినందుకు ఎల్జి తమిళ్‌సైకు,సీఎం రంగస్వామికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

విధులు బహిష్కరించి నిరసన

యానాం ప్రజా పనుల శాఖలో ఓచర్ పెయిడ్ ఉద్యోగులుగా పనిచేస్తున్న సిబ్బంది తమ న్యాయమైన డిమాండ్స్ నెరవేర్చాలని గురువారం విధులు బహిష్కరించి శాంతియుత నిరసన తెలిపారు. ప్రభుత్వం తమ జీతాలకు సంబంధించి రూ.18 వేల వరకు పెంచుతామని మాటిచ్చి కానీ ఇప్పుడు రూ.15వేల లకు మాత్రమే పెంచుతూ ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ సమావేశాల్లో సీఎం రంగస్వామి ప్రకటించడం చాలా బాధాకరమైన విషయమని ఆవేదన వ్యక్తం చేశారు..తక్షణమే శాశ్వత పనిని కల్పించాలని,రూ.18వేల జీతం పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కర్రీ నాగబాబు, రామరాజు, ఎడ్ల బాలకష్ణ, ఐ.ప్రవీణ్, చీకట్ల శ్రీనివాస్, మురళి, ఉద్యోగులు పాల్గొన్నారు.

పశువులకు దాణా అందించండి

పశువులకు దానా లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని మాగాపు సుబ్బారావు అనే రైతు ఆవేదన వ్యక్తం చేశారు .రైతులకు పుదుచ్చేరి ప్రభుత్వం సబ్సిడీపై దాన అందిస్తుందని కానీ యానాంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు.రైతులు దాణా కోసం వెళ్తే యానాం పశువైద్యశాల వారు అనేక ఇబ్బందులు పెడుతున్నారని,డాక్టర్ల కింద స్థాయి వ్యక్తులే పశువులకు వైద్యం చేస్తున్నారని దీనిపై ఉన్నతాధికారులు తగిన చర్యలు తీసుకుని పోషక విలువతో కూడిన దాణాలను తమకు అందించాలని కోరారు.

ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న 8 అంగన్వాడీ హెల్పర్స్ పోస్టుల భర్తీకి ఈ నెలాఖరులోగా అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ జి ఉష తెలిపారు. పెద్దాపురం మండల పరిధిలోని రాయ భూపాలపట్నంలో 2 అంగన్‌వాడీ కేంద్రాలు, పులిమేరు, దివిలి, గోరింట, జీ రాగంపేట, కిర్లంపూడి మండలంలోని ఎస్ ఆర్ పాలెం, ఏలేశ్వరం మండలంలోని ఎర్రవరం గ్రామాల్లో ఒక్కొక్కటి ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఈ పోస్టులకు అర్హులైన స్థానికులైన అభ్యర్థులు ఈ నెలాఖరులోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.పెద్దాపురం ఐసిడిఎస్ కార్యాలయంలో తమ దరఖాస్తులను అందజేయాలన్నారు.

ప్రయివేటు పాఠశాలల్లో పేదలకు ఉచిత విద్య

ప్రజాశక్తి - కాజులూరు

ప్రైవేటు , కార్పొరేట్ పాఠశాలలో 25శాతం విద్యార్థులకు ఉచితంగా సీట్లు ఇవ్వనున్నట్టు ఎంఇఒ కెవివి సత్య నారాయణ తెలిపారు. గురువారం ఎంఇఒ కార్యాలయంలో సత్యనారాయణ విలేకరులతో మాట్లా డుతూ వచ్చే విద్య సంవత్సరం నుండి ప్రైవేటు కార్పొరేట్ విద్యా సంస్థల్లో 25 శాతం సీట్లు విద్యార్థులను ఒకటవ తరగతిలో ఉచితంగా చేర్చుకనులే ఏరాటు చేసినట్టు తెలిపారు. పూర్తి వివరాలకు స్థానిక పాఠశాల హెచ్ఎంను కానీ మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

పంటకాలువలో మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - మండపేట

మండపేట నుంచి రామచంద్రపురం వెళ్లే రోడ్డు చెంతనే ఉన్న అర్త మూరు తూము సమీపంలో గుర్తుతెలియని మృతదేహం గురువారం లభ్యమైంది. మృతుని వయస్సు సుమారు 25 నుంచి 30 సంవత్సరాలు వుం టుంది. మృతదేహం గుర్తు పట్టేందుకు వీలు లేకుండా తీవ్ర దుర్వాసన వెదజల్లు తోంది. స్థానికులు పట్టణ పోలీసులకు సమాచారంఇవ్వడంతో దర్యాప్తు చేపడుతున్నారు.

గుర్తుతెలియని మహిళ మృతదేహం

ద్వారపూడలో అయ్యప్ప స్వామి గుడి ఎదురుగా ఉన్న కాలువ గట్టు మెట్ల మీద సుమారు 60 సంవత్సరములు వయస్సు గల గుర్తుతెలియని మహిళ మృబూతదేహాన్ని బుధవారం గుర్తించినట్లు రూరల్ ఎస్ఐ బి.శివకృష్ణ తెలిపారు. వివరాలు తెలిసినవారు ఈ ఫోన్ నెంబర్లల్లో 94407 96592, 08855232100 స0ప్రదించాలన్నారు.

గుండెపోటుతో విఆర్ఒ మృతి

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలం పాణింగపల్లి గ్రామ విఆర్ఒగా పనిచేస్తున్న పెందుర్తి బాబూరావు బుధవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు తెల్లవారుజామున గుండెనొప్పి వస్తుందని రామచంద్రపురం ఆస్పత్రికి తరలించారు. అప్పటికే ఆయన గుండెపోటుతో మరణించారని వైద్యులు నిర్ధారించారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆయన మృతికి పాణింగపల్లి గ్రామ సర్పంచ్ చీకట్ల సునీత గోపాలం, విఆర్ఒల జిల్లా నాయకులు మల్లేష్ అల్లాడి తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

ప్రయివేటు పాఠశాలల్లో 25 శాతం సీట్లు కేటాయించాలి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

విద్యా హక్కు చట్టం ప్రకారం 2023-24 విద్యా సంవత్సరంలో 1వ తరగతిలో 25 శాతం సీట్లు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులకు ఉచితంగా ప్రవేశాలు కల్పించాలని ఎంపిడిఒ నాతి బుజ్జి ప్రైవేటు పాఠశాలల ప్రిన్సిపల్స్‌కు ఆదేశాలు జారీ చేశారు. గురువారం ప్రయివేటు పాఠశాలల ప్రిన్సిపల్స్‌కు, వెల్ఫేర్ అసిస్టెంట్లకు జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ అన్ని ప్రయివేటు అన్ ఎయిడెడ్ పాఠశాలల హెచ్ఎంలు వారి పాఠశాలల్లో చదువుతున్న ఎల్‌కెజి, యుకెజి విద్యార్థుల వివరాలు ఆన్లైన్‌లో ఇప్పటికే నమోదు చేశారన్నారు. అడ్మిషన్లు కోరుకునేవారు నిర్ణీత గడువు ఏప్రిల్10లోగా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. సీట్లు కేటాయింపు ప్రభుత్వ నియమ నిబంధనలు అనుసరించి సచివాలయ స్థాయిలో జరుగుతుందన్నారు.

హెల్త్ వర్కర్ ఫిర్యాదుపై ఆర్‌డిఒ విచారణ

ప్రజాశక్తి - అంబాజీపేట

తన విధులకు ఆటంకం కలిగిస్తున్నారని హెల్త్ వర్కర్ శ్రావణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం విచారణ చేపట్టామని కొత్తపేట ఆర్‌డిఒ ముక్కంటి అన్నారు. తనను వేధింపులకు గురిచేస్తున్న కె.పెదపూడి సర్పంచ్ భర్త, మాజీ సర్పంచ్, వార్డుసభ్యుడు బీర రాజారావు, హెల్త్ సూపర్వైజర్ నెల్లి మధుబాబు లపై హెల్త్ వర్కర్ శ్రావణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆర్‌డిఒ అంబాజీపేట తహశీల్దార్ కార్యాలయంలో శ్రావణితో పాటు ఇతర హెల్త్ డిపార్ట్మెంట్ ఉద్యోగులను విచారించారు. ఆర్‌డిఒ మాట్లాడుతూ హెల్త్ వర్కర్ కలెక్టరుకు ఫిర్యాదు చేయడంతో కలెక్టర్ ఆదేశాల మేరకు విచారణ చేపట్టానన్నారు. విచారణ మరికొన్ని రోజులు చేయాలన్నారు.

నగదు, నిత్యావసరాలు అందజేత

ప్రజాశక్తి-మండపేట

కేశవరం గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పలివెల చిన్నారికి కరుణామయ యూత్ ఫ్రెండ్స్ సర్కిల్ సమకూర్చిన 50 కేజీల బియ్యం, రూ. 3 వేలనగదు, నిత్యావసర సరుకులను దేదీప్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు అవ్వారు శివాజీ చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో కరుణామయ యూత్ సభ్యులు మండపల్లి పోలా ప్రతాప్, చంద్రమళ్ల సుధీర్, వల్లూరి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశాన భూమి ఆక్రమణ పై సర్వే

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర గ్రామ పంచాయతీ కి చెందిన శ్మశాన భూమి ఆక్రమణకు గురికావడడం తో గురువారం రెవెన్యూ అధికారులు సర్వే నిర్వహించారు. స్మశాన భూమి ఆక్రమణకు గురైందంటు వారం రోజుల క్రితం గ్రామ కార్యదర్శి కామేశ్వరరావు తహశీల్దార్ కొమరం సూర్యరావుకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో గ్రామ సర్పంచ్ వాసా కోటేశ్వరరావు, పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామస్తుల సమక్షంలో సర్వే డిటి శ్రీరామ్, గ్రామ రెవెన్యూ అధికారులు, సర్వే జరిపారు . ఈ మేరకు సరిహద్దుల్లో రాళ్ల ఏర్పాటు చేస్తున్నట్లు కార్యదర్శి కామేశ్వరరావు తెలిపారు.

వచ్చే ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా రామరాజు

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటాలు చేస్తున్న ఎర్రం శెట్టి రామరాజు 2024 అసెంబ్లీఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు బుధవారం ప్రకటించారు. విలేకరుల సమావేశంలో రామరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి రైతుల సమస్యల పరిష్కారానికి తాను ఎప్పుడూ ముందు ఉంటానని అన్నారు. అదేవిధంగా గ్రామస్థాయిలను పట్టణంలోని వార్డుల్లోనూ అభివృద్ధి పనుల్లోనూ ఆయా ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం కావాలన్నారు.

అంబేద్కర్ ఆశయాలు ఆదర్శనీయం

ప్రజాశక్తి-రాజోలు

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని రాష్ట్ర సుగతీ గీత ఉపకులాల సంఘ అధ్యక్షులు ఏ1 సేవా సమితి వ్యవస్థాపకులు చెల్లుబోయిన శ్రీనివాస్ అన్నారు. పొన్నమండ జిల్లా పరిషత్ ప్రభుత్వ హై స్కూల్లో గురువారం దళిత చైతన్య వేదిక నిర్వహించిన పే బ్యాక్ టు ద సొసైటీ కార్యక్రమంలో భాగంగా 72 మంది టెన్త్ విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. పొన్నమండ గ్రామ సర్పంచ్ కుక్కల బేబీ కుమారి, ప్రధానోపాధ్యాయురాలు ఎ.రోహిణి మాట్లాడుతూ కార్యక్రమంలో చైతన్య వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకష్ణ, రిటైర్డ్ రాజోలు ఎంఇఒ జొన్నలగడ్డ గోపాలకృష్ణ, విద్యాకమిటీ చైర్మన్ అప్పారి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

నూకాంబిక ఆలయానికి యాత్రికుల తాకిడి

ప్రజాశక్తి - ఆలమూరు

చింతలూరు నూకాంబిక అమ్మవారి జాతర, తీర్థ ఉత్సవాలు బుధవారం ఉగాది కావడంతో యాత్రికులు పోటెత్తారు. ఉదయం నుండి అమ్మవారికి మొక్కులు తీర్చుకునేందుకు ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల నుండి వేలాదిమంది అమ్మవారిని దర్శించుకునేందుకు వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు. కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు, కొత్తపేట నియోజకవర్గం జనసేన పార్టీ అధ్యక్షులు బండారు శ్రీనివాసు, కొత్తపేట డిఎస్‌పి కెవి.రమణలు అమ్మవారిని దర్శించుకున్నారు.

కేశవరంలో చేపల షెడ్డుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-మండపేట

కేశవరం గ్రామంలో ఫిషర్ మెన్ సొసైటీ మత్స్యకారులు చేపలు విక్రయించేందుకు మండల ప్రజా పరిషత్ నిధులు రూ.7 నిర్మిస్తున్న చేపల షెడ్డుకు ఎంపిపి వుండమట్ల వాసు శంకు స్థాపన చేశారు. ఆయన మాట్లా డుతూ చేపల విక్రయాలకు అటు మత్స్యకారులకు ఇటు వినియోగదారులకు సౌకర్యం వంతంగా ఉం డేందుకు ఈ షెడ్ నిర్మాణం చేపడు తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

In the Court of the Honourable Principal Junior Civil Judge at Rajamahendravaram
O.S. NO. 900/2022

Between:
State bank of India, Pushkarghat Branch, Rajahmundry, Rep. by its Branch Manager ...*Plaintiff*
Vs
D-1: Maddiposi Pydireddy
D-2: Sabba Kranti Kiran
...*Defendants*

SUMMONS

To:
D-1: Maddiposi Pydi Reddy
S/o. Papa Rao Reddy,
D.No. 2-1-11, Ashram Street,
Alcot Gardens,
Rajahmundry - 533101.

Please take notice that the above plaintiff filed the suit against you for recovery of an amount **Rs. 3,02,979/-** together with subsequent interest and other reliefs. The above suit stand posted **to 29-03-2023** for your appearance either in person or through a pleader on the above mentioned date in the said court **at 10.30 A.M** to answer the claim failing which the matter will be disposed off as per law.

KANDUKURI SRINIVAS
SBI Panel Advocate
Rajamahendravaram
Cell: 9059549017

ఒరిజినల్ దస్తావేజులు పోయినవి

ఒరిజినల్ దస్తావేజులు నెం. (1) 2870/2008, నెం. (2) 1376/2003 పోయినవి. ది. 10-03-2023వ తేదీన జిరాక్సు కాపీలు తీయించుకొను నిమిత్తం ముమ్మిడివరం నుండి అమలాపురం ఆటోలో ప్రయాణిస్తుండగా జారి పడిపోయినవి. పై దస్తావేజులు దొరికినవారు ఈక్రింది అడ్రసుకు అందజేయవలసినదిగా కోరుచున్నాము.

కొత్త నాగదుర్గ సత్యానందరావు
S/o. వెంకటేశ్వరరావు
తానేల్లంక, ముమ్మిడివరం మండలం
డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 8639565686

In the Court of the II Additional Judicial I Class Magistrate cum Junior Civil Judge, Tanuku
O.S. No. 120/2021

Plaintiff: Karri Venkata Reddy
Defendant:
Medapati Rama Krishna Reddy & Others
D-3: Padala Bapayamma,
W/o. Suryanarayana Reddy, Chirla Jaggireddy gari Street, Gopalapuram, Ravulapalem Mandal.

పై నెంబరు దావాలో వాది ప్రామిశరీ నోట్లు నిమిత్తం దావా చేయగా 3వ ప్రతివాది అయిన మీరు దావా సమన్లు తీసుకోకుండా Evade చేయుచున్నందున **ది. 03-4-2023వ తేదీ ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు కాని యెడల పరోక్షమందు తీర్మానించబడును.

Tanuku
23-3-2023

D.RADHA
Advocate, Tanuku

In the Court of the IInd Additional District & Sessions Judge (MACT) Amalapuram, East Godavari District
M.V.O.P. No. 100/2022

Between:
Katru Kiran Kumar ...*Petitioner*
AND
Kota Rambabu and another
...*Respondents*

Notice to Respondent:
R-2: Chintalapudi Ramesh Babu, S/o. Surya Rao, Hindu, age not known, Door No. 4-129, Settibalija Street, G.Kottapalli Village, Gokavaram Mandal, E.G.Dt., A.P., Pin: 534426. (Owner of Motor Cycle bearing Regd. No. AP 05 BM 1219)

In the above M.V.O.P. No. 100/2022 the 2nd respondent hearing date stand posted to **18-04-2023 at 10.30 AM** before the 2nd Additional District and Sessions Judge, Amalapuram, E.G.Dt., Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex party in your absence.

Hearing date: 18-04-2023

N.RAJASEKHAR, Advocate
Amalapuram Amalapuram, E.G.Dt., A.P
16-03-2023 Cell: 9849193665

గ్రామపంచాయితీ కార్యాలయం, అర్తమూరు

రి.క. నెం.09/2023 తేది.21-03-2023

టెండరు ప్రకటన

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, మండపేట మండలంలోని అర్తమూరు గ్రామపంచాయితీకి 2023-2024 సంవత్సరంనకు గ్రామపంచాయితీకి అవసరమగు ఈ దిగువ చూపిన అయిటములు దాఖలా సామగ్రి సరఫరా చేయుటకు పంచాయితీకి అవసరమగు వస్తువులు సరఫరా చేయుటకు గాను ది. 31-03-2023 తేది శుక్రవారము ఉదయం గం॥ 10.30 నుండి మధ్యాహ్నం గం॥ 12.30 ని॥ల వరకు పంచాయితీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన వేరొకరిచే గాని సీల్డు టెండర్లు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం గం॥ 2.00 ని॥లకు అప్పటికి హాజరైన టెండరుదార్ల సమక్షమున సీల్డు టెండర్లు తెరువబడును. టెండర్లు దాఖలు చేయువారు నిర్ణీత ధరావత్తు చెల్లించి క్రమమైన రశీదు పొంది రశీదును టెండరు దరఖాస్తుతో జతపరచి దాఖలు చేయవలెను. మిగిలిన వివరమును పంచాయితీ కార్యాలయం పనిచేయు వేళల యందు తెలుసుకొనవచ్చును.

వ.నెం.	టెండరు వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1	2023-2024 సం॥రంనకు కార్యాలయమునకు అవసరమగు స్టేషనరీ సరఫరా చేయుటకు	రూ.100/-
2	2023-2024 సం॥రంనకు అవసరమగు ప్రజారోగ్య సామాగ్రి మరియు క్రిమిసంహారక మందులు సరఫరా చేయుటకు	రూ.100/-
3	2023-2024 సం॥రంనకు అవసరమగు చేతిపంపుల విడిభాగములు సరఫరా చేయుటకు	రూ.100/-
4	2023-2024 సం॥రంనకు అవసరమగు వీధి విద్యుత్ దీపముల విడిభాగములు సరఫరా చేయుటకు	రూ.100/-
5	2023-2024 సం॥రంనకు ప్రజారోగ్య సిబ్బందికి దుస్తులు కుట్టుకూలుతో కలిపి మరియు చెప్పులు సరఫరా చేయుటకు	రూ.100/-
6	2023-2024 సం॥రంనకు ప్రజారోగ్య సిబ్బందికి సబ్బులు మరియు కొబ్బరినూనె సరఫరా చేయుటకు	రూ.100/-

స్థలం: అర్తమూరు, తేది: 07-03-2023

శ్రీమతి గొలుగూరి అన్నపూర్ణ
సర్పంచ్
గ్రామపంచాయితీ, అర్తమూరు

సం/- **శ్రీమతి ఎస్.ఎన్.వి.భీమేశ్వరి**
పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయితీ, అర్తమూరు